ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక: 04 | శుక్రవారం, 05 సెప్టెంబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


# 100 ఏళ్లలో రాని భారీ వరద



ప్రజలను ఆదుకుంటామని
సీఎం రేవంత్ రెడ్డి హామీ
కోడంగల్ తో సమానంగా
కామారెడ్డి అభివృద్ధి
ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
వరద నష్టం పై
పూర్తిస్థాయి అంచనాలను
అధికారులు తయారు చేయాలి
నష్టపోయిన పంట పొలాలకు
పరిహారం అందిస్తాం
కష్టాల్లో ఉన్న ప్రజలకు
నాయకులు దగ్గరగా ఉండాలి
వరద ప్రభావిత ప్రాంతాలను
సందర్శించిన సీఎం



**కామారెడ్డి, ప్రజాస్వరం :**

100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది.. ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రప హెడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుడు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు

..మిగతా 2లో

## సింగపూర్ సహకారంతో చెన్నైలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

మా బంధం దౌత్యానికి మించినది.. సింగపూర్‌పై మోదీ వ్యాఖ్యలు
ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం
వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం
యూపీఐపేనౌ అనుసంధానంలో చేరిన మరో 13 భారత బ్యాంకులు



**సింగపూర్, ప్రజాస్వరం**

భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో

..మిగతా 2లో



## కవిత అబద్ధం చెప్పారు

హరీశ్ వల్ల కాదు,
కేసీఆర్ వల్లే బీఆర్ఎస్‌ను వీడా:
కొండా విశ్వేశ్వర్ రెడ్డి
కవిత వ్యాఖ్యలను
ఖండించిన కొండా
కేసీఆర్, కేటీఆర్ అహంకారం
వల్లే పార్టీ వీడానని వ్యాఖ్య
కాళేశ్వరం అవినీతి
కేసీఆర్‌దేనని సంచలన ఆరోపణ

02

## ఖైరతాబాద్ గణపతి నిమజ్జనానికి షెడ్యూల్ ఖరారు

దర్శనాలు నేటి అర్ధరాత్రి వరకే!
శనివారం ఉదయం 6 గంటలకు
శోభాయాత్ర ప్రారంభం
మధ్యాహ్నం 1:30 గంటల్లోపే
నిమజ్జనం పూర్తి
భారీ బందోబస్తు ఏర్పాటు

**హైదరాబాద్, ప్రజాస్వరం**

లక్షలాది మంది భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన కార్యక్రమానికి పోలీసులు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. శనివారం మధ్యాహ్నం 1:30 గంటల లోపే నిమజ్జన ప్రక్రియను పూర్తి చేసేలా స్పష్టమైన

..మిగతా 2లో





## పోటెత్తిన యమున

ప్రమాదకర స్థాయిని దాటి ప్రవాహం
ఢిల్లీని ముంచెత్తిన యమునా నది వరదలు
మజ్నూ కా టిలా, బదర్‌పూర్ సహా అనేక ప్రాంతాలు జలమయం
తాత్కాలిక శిబిరాల్లో తలదాచుకుంటున్న వేలాది కుటుంబాలు
నీట మునిగిన మార్కెట్లు, దుకాణాలు.. జీవనోపాధికి గండి
పాత రైల్వే బ్రిడ్జి మూసివేత.. కొనసాగుతున్న సహాయక చర్యలు

02




## ఒకటికి మించి ఓటరు ఐడీ కలిగి ఉడటం నేరం : ఈసీ

అదనపు కార్డులను
సరెండర్ చేయాలి
రెండు చోట్ల ఓటరుగా
ఉన్నట్లయితే.. ఒకచోట
తొలగించుకోవాలి

02



## నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదం

ముగ్గురు పిల్లల్ని పెట్రోల్
పోసి తగులబెట్టి...
ఆపై తండ్రి ఆత్మహత్య
కల్వకుర్తి మండలంలో ఘటన
భార్యతో గొడవపడి గత నెల
30న పిల్లలతో బయటకు
వెళ్లిన వెంకటేశ్వర్లు
ముగ్గురు పిల్లలను పెట్రోల్
పోసి తగులపెట్టినట్లు
గుర్తించిన పోలీసులు
ఆ తర్వాత పురుగుల మందు
తాగి ఆత్మహత్య చేసుకున్న
వెంకటేశ్వర్లు

02

## ఏవి చౌక..ఏవి ప్రియం?

### సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ 2.0

వస్తు, సేవల పన్ను
(జీఎస్టీ) విధానంలో
చారిత్రాత్మక మార్పులు
సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి
రానున్న కొత్త పన్ను రేట్లు
ఇకపై ప్రధానంగా 5 శాతం, 18
శాతం శ్లాబులే అమలు
నిత్యావసరాలు, పాల ఉత్పత్తులు,
ఆహార పదార్థాల ధరల తగ్గింపు
పాన్ మసాలా, సిగరెట్లపై అధిక
పన్ను కొనసాగింపు
చక్కెర పానీయాలపై పన్ను
28 శాతం నుంచి
40 శాతానికి పెంపు




02

## తెలంగాణ జాగృతిలో ముసలం

కవితపై సొంత నేత తీవ్ర వ్యాఖ్యలు
ఆమెపై అసంతృప్తి
వ్యక్తం చేసిన నాయకులు
కేసీఆర్‌కే కట్టుబడి
ఉంటామని స్పష్టీకరణ
కవిత నిర్ణయాలతో
ప్రశ్నార్థకంగా కార్యకర్తల భవిష్యత్తు
కవిత సామాజిక న్యాయంపై
కీలక నేత రాజీవ్ సాగర్ ప్రశ్నలు
జాగృతి ఆశయాలు పక్కదారి
పడుతున్నాయని ఆరోపణ

**హైదరాబాద్, ప్రజాస్వరం**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సాంస్కృతిక సంస్థ తెలంగాణ జాగృతిలో అంతర్గత విభేదాలు రాజుకున్నాయి. సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంపై ఆ సంస్థకు చెందిన కీలక నేత మేడే రాజీవ్ సాగర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తామంతా కేసీఆర్ కోసమే పనిచేస్తామని, ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కవిత తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సంస్థలోని కార్యకర్తల భవిష్యత్తు అంధకారంలో పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ సాగర్ మాట్లాడుతూ, "తెలంగాణ

..మిగతా 2లో



# ఒకటికి మించి ఓటరు ఐడీ కలిగి ఉడటం నేరం : ఈసీ

- **అదనపు కార్డులను సరెండర్ చేయాలి**
- **రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తొలగించుకోవాలి**

**దిల్లీ, ప్రజాస్వరం:**

ఓటరు కార్డులకుసంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. ''రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలి'' అని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం 7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు ఉందన్నారు. వందలాది గొంతుకలను నొక్కిన చోటే.. వేలాది స్వరాల సరస్వతీ నమస్తుభ్యం.. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియాపబ్లిసిటీ సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# ఖైరతాబాద్ గణపతి నిమజ్జనానికి షెడ్యూల్ ఖరారు

**మొదటిపేజీ తరువాయి**

షెడ్యూల్‌ను ప్రకటించారు. బుధవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది.ః భక్తుల దర్శనం కోసం నేటి అర్ధరాత్రి 12 గంటల వరకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. ఆ తర్వాత రేపు తెల్లవారుజాము నుంచే విగ్రహం వద్ద ఉన్న షెడ్డును తొలగించే పనులు మొదలుపెడతారు. అదే రోజు రాత్రి 12 గంటల తర్వాత విగ్రహాన్ని భారీ ట్రాలీ పైకి చేర్చి, వెల్డింగ్ పనులు చేపడతారు. ఈ పనులన్నీ పూర్తి కాగానే శోభాయాత్రకు విగ్రహాన్ని సిద్ధం చేస్తారు. ఈ ఏర్పాట్లపై సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యాహ్నం 1:30 గంటల లోపు నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ ప్రణాళిక ప్రకారం, యాత్ర సజావుగా, నిర్ణీత సమయంలో ముగిసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

# తెలంగాణ జాగృతిలో ముసలం

**మొదటిపేజీ తరువాయి**



జాగృతి నాయకులమైన మేము ఎల్లప్పుడూ కేసీఆర్ కోసమే పని చేస్తాం. ఆయన నిర్ణయమే మాకు శిరోధార్యం. కానీ, కవిత గారు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల 19 ఏళ్లుగా సంస్థ కోసం కష్టపడిన వారి జీవితాలు, రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి?" అని ప్రశ్నించారు. జాగృతి సంస్థ కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఆశయాల కోసం పనిచేయాలని, కానీ ఇప్పుడు ఎవరి కోసం, ఎవరి ఆశయాల కోసం పనిచేస్తోందో అర్థం కావడం లేదని విమర్శించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న కవితకు రెండుసార్లు ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా అవకాశాలు వచ్చాయని గుర్తు చేశారు. ఆమె వెనుక నడిచిన కార్యకర్తలకు ఎలాంటి సామాజిక న్యాయం జరిగిందని నిలదీశారు. కవిత వ్యక్తిగత ఎజెండాతో పనిచేస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. రాత్రింబవళ్లు మేం కవిత చెప్పినట్లు పని చేశామని, కానీ ఆమె తీసుకున్న నిర్ణయం పట్ల తామంతా బాధపడుతున్నామని అన్నారు. కవిత చేసిన పని వల్ల మా జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# కవిత అబద్ధం చెప్పారు

- **హరీశ్ వల్ల కాదు, కేసీఆర్ వల్లే బీఆర్ఎస్‌ను వీడా:**
- **కొండా విశ్వేశ్వర్ రెడ్డి**
- **కవిత వ్యాఖ్యలను ఖండించిన కొండా**
- **కేసీఆర్, కేటీఆర్ అహంకారం వల్లే పార్టీ వీడానని వ్యాఖ్య**
- **కాళేశ్వరం అవినీతి కేసీఆర్‌దేనని సంచలన ఆరోపణ**



**హైదరాబాద్, ప్రజాస్వరం**

బీఆర్ఎస్ పార్టీ నుంచి విజయశాంతి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతలు బయటకు వెళ్లిపోవడానికి మాజీ మంత్రి హరీశ్ రావు కారణమంటూ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కవిత ఆరోపణల్లో వాస్తవం లేదని, తాను బీఆర్ఎస్‌ను వీడటానికి కేసీఆర్, కేటీఆరే కారణమని ఆయన స్పష్టం చేశారు. హరీశ్ రావు వల్ల తాను పార్టీని వీడలేదని తేల్చి చెప్పారు. "కేసీఆర్, కేటీఆర్ అహంకారం, వారి అవినీతి భరించలేకే నేను బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాను. కవిత ఇప్పుడు అమాయకురాలిలా మాట్లాడుతున్నారు. ఆమె అవినీతికి పాల్పడలేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఒకే కుటుంబం రాష్ట్రాన్ని పాలించిందని, దాని ఫలితంగానే పార్టీ నుంచి నేతలు వెళ్లిపోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపైనా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మొత్తం కేసీఆర్‌దేనని ఆరోపించారు. ఆ ప్రాజెక్టు విషయంలో హరీశ్ రావు పాత్ర కేవలం సంతకాలు పెట్టడానికే పరిమితమైందని కొండా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, కవితను బీజేపీ వైపు కూడా చూడనివ్వబోమని ఆయన తేల్చి చెప్పారు.

# 100 ఏళ్ళలో రాని భారీ వరద

**మొదటిపేజీ తరువాయి**



వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క , సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్ , ఆర్&బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు. కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్థనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జిలను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్&బీ వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మేటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే కాటిపల్లి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసే ప్రజల ప్రాణాల సంరక్షించుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన యమున

- **ప్రమాదకర స్థాయిని దాటి ప్రవాహం**
- **ఢిల్లీని ముంచెత్తిన యమునా నది వరదలు**

**ఢిల్లీ, ప్రజాస్వరం**



దేశ రాజధాని ఢిల్లీని యమునా నది వరదలు ముంచెత్తాయి. నది ఉగ్రరూపం దాల్చడంతో అనేక లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వీధులు చెరువులను తలపిస్తుండగా, మార్కెట్లు, ఇళ్లు నీటమునిగాయి. బుధవారం మధ్యాహ్నం 1 గంట సమయానికి యమునా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. హథినీకుండ్ బ్యారేజీ నుంచి భారీగా నీటిని విడుదల చేయడంతో యమునా నది పోటెత్తింది. దీంతో వసుదేవ్ ఘాట్, యమునా ఘాట్‌లతో పాటు మజ్ను కా టిలా, మదన్‌పూర్ ఖదర్, బదర్‌పూర్ వంటి నివాస ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అధికారులు ముందుజాగ్రత్త చర్యగా పాత రైల్వే బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, తాత్కాలిక శిబిరాలకు తరలించారు. అయినప్పటికీ, వరద ప్రభావిత ప్రాంతాల్లో హృదయ విదారక దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. సర్వం కోల్పోయిన ప్రజలు కట్టుబట్టలతో రోడ్లపైకి వచ్చి, సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు రద్దీగా ఉండే మజ్ను కా టిలా మార్కెట్ ఇప్పుడు నిశ్శబ్దంగా మారింది. వరద నీరు దుకాణాల్లోకి చేరడంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. "రాత్రికి రాత్రే దుకాణం ఖాళీ చేశాం. చాలా సరుకులు కాపాడుకున్నా, కొన్ని పాడైపోయాయి. వరద తగ్గాక దుకాణానికి మరమ్మతులు చేయాలంటే పెద్ద ఖర్చు అవుతుంది," అని దుకాణదారుడు అనుప్ థాపా ఆవేదన వ్యక్తం చేశారు. 2023 తర్వాత మళ్లీ ఇలాంటి పరిస్థితి రావడం ఇది రెండోసారని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. మదన్‌పూర్ ఖదర్‌లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. తమ పూరి గుడిసెలు నీటిలో మునిగిపోవడంతో వందలాది కుటుంబాలు రోడ్డు పక్కన ప్లాస్టిక్ షీట్ల కింద తలదాచుకుంటున్నాయి. "మా సామాన్లన్నీ ఇంట్లోనే ఉండిపోయాయి. కొన్ని మాత్రమే తెచ్చుకోగలిగాం. ముఖ్యంగా మహిళలు టాయిలెట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని తాయారా అనే మహిళ తన గోడు వెళ్లబోసుకుంది. వంట సామాగ్రి లేక, కనీసం వండుకోవడానికి కూడా అవకాశం లేక కేవలం బిస్కెట్లు, బన్నులతోనే కడుపు నింపుకుంటున్నామని మరికొందరు వాపోయారు. యమునా బజార్, బదర్‌పూర్ ప్రాంతాల్లో ఇళ్లు, దుకాణాలు నది మధ్యలో ఉన్నట్లు కనిపిస్తున్నాయి. బదర్‌పూర్‌లో ఇళ్ల పై కప్పులు మాత్రమే నీటిపై కనిపిస్తున్నాయి. "ఏళ్ల తరబడి కష్టపడి నా భార్యాబిడ్డల కోసం ఈ ఇల్లు కట్టుకున్నాను. ఇప్పుడు అదంతా నీటిపాలైంది. మేం ఎక్కడికి వెళ్లాలి?" అని తన సామానును తలపై పెట్టుకుని నీటిలో నిలబడిన అసీఫ్ కన్నీటిపర్యంతమయ్యారు. కొందరు ఇంకా ఇళ్లలోనే చిక్కుకుపోయి ఉంటారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వరద తగ్గిన తర్వాత తమ జీవితాలను తిరిగి ఎలా నిర్మించుకోవాలో తెలియక బాధితులు నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు

# నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదం

**నాగర్‌కర్నూలు, ప్రజాస్వరం**

తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా భర్త ఆత్మహత్య చేసుకోగా, అదృశ్యమైన ముగ్గురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి. వెల్దండ మండలంలో ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న గుత్తా వెంకటేశ్వర్లు భార్యతో గొడవపడి గత నెల 30న ముగ్గురు పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్ళాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో వెంకటేశ్వర్లు మృతి చెంది కనిపించాడు. అతని పక్కనే పురుగుల మందు డబ్బా ఉండటంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే, ముగ్గురు పిల్లల ఆచూకీ లభించలేదు. డిండి ప్రాజెక్టు పరిసరాల్లో తండ్రి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. బుధవారం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైన తర్వాత, చిన్నారుల ఆచూకీ గురువారం ఉదయం వరకు తెలియరాలేదు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఉప్పునుంతల మండలం సూర్యా తండా సమీపంలో వెంకటేశ్వర్లు చిన్న కుమార్తె వర్షిణి (6), కుమారుడు శివధర్మ (4) మృతదేహాలు, తాండ్ర సమీపంలో పెద్ద కుమార్తె మోక్షిత (8) మృతదేహం లభ్యమయ్యాయి. చిన్నారులను పెట్రోలు పోసి తగులబెట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

# చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

**మొదటిపేజీ తరువాయి**



కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు.డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐపేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో (CECA) పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

# ఏవి చౌక.. ఏవి ప్రియం?

**న్యూఢిల్లీ, ప్రజాస్వరం :**




దేశంలోని పరోక్ష పన్నుల విధానంలో పెను మార్పులకు జీఎస్టీ కౌన్సిల్ శ్రీకారం చుట్టింది. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఉన్న బహుళ పన్ను శ్లాబుల స్థానంలో ప్రధానంగా 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబుల విధానాన్ని ఆమోదించింది. ఈ కొత్త విధానం సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. ఈ మార్పుల ఫలితంగా పాలు, పప్పుల నుంచి దుస్తులు, చెప్పుల వరకు అనేక నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.

**ఏయే వస్తువులు చౌక కానున్నాయి?**

ప్రస్తుతం 12 శాతం, 28 శాతం పన్ను శ్లాబులలో ఉన్న అనేక వస్తువులను కొత్తగా ప్రతిపాదించిన 5 లేదా 18 శాతం శ్లాబుల్లోకి మార్చడంతో వినియోగదారులపై భారం తగ్గనుంది. ఈ నిర్ణయంతో ప్రజలు రోజూ వినియోగించే కిరాణా సరుకులు, వ్యవసాయ ఉత్పత్తులు, దుస్తులు వంటి ఎన్నో వస్తువులు చౌకగా లభించనున్నాయి.

ఆహార పదార్థాలు, నిత్యావసరాలు: పాల ఉత్పత్తులైన ప్యాకెట్ పాలు (యూహెచ్‌టీ) ఇకపై పన్ను రహితం కానున్నాయి. ప్రస్తుతం వీటిపై 5 శాతం పన్ను ఉంది. కండెన్స్‌డ్ మిల్క్, వెన్న, నెయ్యి, పనీర్, చీజ్ వంటివి 12 శాతం నుంచి 5 శాతం శ్లాబులోకి రానున్నాయి. పాస్తా, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, డ్రై ఫ్రూట్స్ (బాదం, పిస్తా, జీడిపప్పు), శుద్ధి చేసిన చక్కెర, మిఠాయిలు, కూరగాయల నూనెలు, నమ్కీన్, భుజియా వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై పన్ను 1218 శాతం నుంచి కేవలం 5 శాతానికి తగ్గనుంది. మినరల్ వాటర్, ఏరేటెడ్ వాటర్ (చక్కెర లేనివి) కూడా 18 శాతం నుంచి 5 శాతానికి మారనున్నాయి.

వ్యవసాయం, ఎరువులు: రైతాంగానికి ఊరటనిస్తూ ఎరువులపై జీఎస్టీని 12/18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. విత్తనాలు, పంట పోషకాలు వంటి ఇతర వ్యవసాయ ఉత్పాదకాలపై కూడా పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి హేతుబద్ధీకరించారు.

ఆరోగ్యం, వినియోగ వస్తువులు: ప్రాణాలను రక్షించే మందులు, కొన్ని వైద్య పరికరాలపై పన్నును 12/18 శాతం నుంచి 5 శాతానికి లేదా కొన్నింటిపై పూర్తిగా సున్నాకు తగ్గించారు. సామాన్యులు వాడే చెప్పులు, దుస్తులపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గనుంది. టెలివిజన్ లాంటి కొన్ని రకాల ఎలక్ట్రికల్ ఉపకరణాలపై కూడా పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు.

**ప్రియం కానున్నవి.. పన్ను భారం తగ్గనివి ఇవే!**

సామాన్యులకు ఊరట కల్పిస్తూనే, విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై జీఎస్టీ కౌన్సిల్ కఠినంగా వ్యవహరించింది. పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న అధిక జీఎస్టీ రేట్లు, పరిహార సెస్సులు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఈ ఉత్పత్తుల విలువను ఇకపై లావాదేవీల విలువకు బదులుగా రిటైల్ అమ్మకం ధర (ఆర్ఎస్పీ) ఆధారంగా లెక్కిస్తారు. దీనివల్ల పన్ను ఎగవేతకు అడ్డుకట్ట పడుతుంది.

ముఖ్యంగా, చక్కెర లేదా ఇతర తీపి పదార్థాలు కలిపిన అన్ని రకాల శీతల పానీయాలపై పన్నును భారీగా పెంచారు. ప్రస్తుతం 28 శాతంగా ఉన్న పన్నును ఏకంగా 40 శాతానికి పెంచుతూ కొత్త శ్లాబును ప్రవేశపెట్టారు. విలాసవంతమైన వస్తువులైన ఖరీదైన కార్లు, ప్రీమియం మద్యం వంటివి కూడా ఈ 40 శాతం పన్ను పరిధిలోకి వస్తాయి. ఈ నిర్ణయాలతో సామాన్యులకు ఉపశమనం కలిగిస్తూనే, హానికరమైన ఉత్పత్తుల వాడకాన్ని నిరుత్సాహపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# గురువుకు వందనం

క్షీరము నిచ్చేది ధేనువు
జ్ఞానము నిచ్చేది గురువు
దేవ గురువు బృహస్పతి
గురుదేవుడేప్పడూ సరస్వతే!!
అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు
నడిపించేది గురువు
మంచి మనిషిగా తీర్చిదిద్దేది
గురువు
మంచిని బోధించేది గురువు
గురువు లేని విద్య గుడ్డి విద్య!!
విజ్ఞానం పంచేది గురువు
తన విద్యను ధారపోసేది
గురువు
ప్రపంచంలో అన్నిటికీ రెండు
కొమ్ములే ఉంటే
మూడు కొమ్ములు ఉన్నవాడు
గురువు!!

గు=1 రు =2 వు =3
దేవులపల్లి రమేశ్.
నంగునూర్, సిద్దిపేట జిల్లా
చరవాణి :-9963701294



## గణేష్ మండపం వద్ద అన్నదానం చేసిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ దంపతులు

**శామీర్ పేట / సెప్టెంబర్ 4 ( ప్రజాస్వరం ):**

తూముకుంట మున్సిపల్ పరిధిలోని తూముకంట మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గురువారం వరసిద్ధి వినాయక విగ్రహం వద్ద తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక స్వామి వద్ద నాగేష్ యాదవ్ దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని లంబోదరుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపల్ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కళాకారులను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలి

- ప్రజా నాట్యమండలి డిమాండ్

**వికారాబాద్, సెప్టెంబర్ 4(ప్రజా స్వరం):**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ కళాకారులను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలి అని ప్రజా నాట్యమండలి డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం వికారాబాద్ సీ ఐ టి యు కార్యాలయం లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం గణేష్ లు పాల్గొని మాట్లాడుతూ జానపద కళాలు గ్రామీణ ప్రాంతాల్లో అడుగంటి పోతున్నాయని, కళలను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న. కళాకారుల పరిస్తితి దీనావస్థలో ఉందని అన్నారు. కళ కళకోసం కాదు, కళ ప్రజల కోసం అన్నారు. ప్రభుత్వాల ఆదరణ లేక గ్రామీణ ప్రాంతాల్లో కళారూపాలు, ఆటలు, పాటలు అడుగంటి పోతున్నాయని అన్నారు. ఈ పాలకులు తమ తమ అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారు. తర్వాత మపట్టించుకోవడము లేదు అన్నారు. గ్రామాల్లో ఉన్న డప్పు, వాయిద్య కళా కారులు, డాన్సు ఆట,పాట ఓగ్గు కళా కారులు ఉన్నారు. వీరిని గుర్తించి, ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలీ. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. వయసు పైబడిన కళా కారులకు వారికి పింక్షన్,ఇండ్లు, భూమి ఇవ్వాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈనెల 12న వికారాబాద్ జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున కళ కారుల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఉంది. గ్రామాల్లో ఉన్న అన్ని రకాల కళా కారులు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, శ్రీనివాస్ యాదయ్య, సత్తయ్య, శ్యామయ్య రాజు ,అనందం, వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# చాంపియన్స్ గా జడ్పిహెచ్ఎస్ తూంకుంట

- ముగిసిన ఎస్ జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు
- గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్.

శామీర్ పేట సెప్టెంబర్ 4(ప్రజాస్వరం) 69వ ఎస్ జి ఎఫ్ షామీర్పేట్ జోనల్ లెవెల్ టోర్నమెంట్ (శామీర్ పేట్ మూడుచింతలపల్లి మండలాలు) జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్లో నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. గత మూడు రోజులుగా జగ్గంగూడ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన శామీర్ పేట్ జోనల్ స్థాయి క్రీడా పోటీలైన వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన జట్లకు శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, ఎంఈఓ కమలాకర్, ఎస్సై సోమిరెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు సహకరించిన పిడిలు, పిఇటీలు, ఉపాధ్యాయులు, జీనియస్ గ్రామర్ స్కూల్ పాఠశాల యజమాన్యానికి గుర్రం సత్తిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వెల్లడించారు. నేను చదువుకునే రోజుల్లో ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకుని పోలీస్ ఆఫీసర్ ఉద్యోగం సాదించానని చెప్పారు. ఉన్నతమైన స్థానంలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు గోపాల్, నాగలక్ష్మి, జ్యోతి, మదన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గెలుపొందిన విజేతలు వీరే...
వాలీబాల్ క్రీడా పోటీల్లో అండర్17 బాలుర విభాగంలో విజేత టెక్నో స్కూల్ ప్రధమ స్థానం. ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి నిలిచారు. వాలీబాల్ అండర్ 17 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి ప్రధమ బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో విజేత టెక్నో స్కూల్ నిలిచారు. వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో సరస్వతి విద్యానికేతన్ ప్రధమ స్థానంలో నిలువగా, ఎంజెపిటీ శామీర్ పేట్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో విజేత టెక్నో స్కూల్ ప్రధమ స్థానం, జడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి ద్వితీయ స్థానం, ఖోఖో లో అండర్ 17 బాలుర విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ తూంకుంట ప్రధమ స్థానం, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ అలియాబాద్ నిలిచింది. బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రధమ స్థానం, ద్వితీయ స్థానంలో విజేత టెక్నో స్కూల్ నిలిచింది. అండర్ 14 బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రధమ స్థానంలో నిలువగా, ఎంజెపి శామీర్ పేట్ ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రధమ స్థానం, జీనియస్ గ్రామర్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. కబడ్డీ క్రీడాపోటీల్లో అండర్17 బాలుర విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ తూంకుంట ప్రధమ స్థానం, జడ్.పి.హెచ్.ఎస్ దేవరయాంజాల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్17 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రధమ స్థానం, ద్వితీయ స్థానంలో శాంతి నికేతన్ విద్యాలయ నిలిచింది. అండర్ 14 బాలుర విభాగంలో జీనియస్ గ్రామర్ స్కూల్ ప్రధమ స్థానం, శ్రీ టి.చైతన్య హైస్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో జైన్ హెరిటేజ్ ప్రధమ స్థానం, విజేత టెక్నో స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఓవర్ ఆల్ చాంపియన్ గా జడ్పిహెచ్ఎస్ తూంకుంట పాఠశాల నిలిచింది. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



## అన్నప్రసాదం కార్యక్రమానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**శామీర్ పేట సెప్టెంబర్ 4(ప్రజాస్వరం)**

వినాయక చవితి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో ప్రైమరీ స్కూల్ దగ్గర ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి పలువురు నాయకులతో కలిసి వినాయకుడుని దర్శించుకొని, అన్న ప్రసాదం కార్యక్రమానికి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ,మెంబర్ తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్, రామాలయం ధర్మకర్తలు భీమిడి సంజీవ్ రెడ్డి, గుడిసేని హరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, నాయకులు పిన్నింటి ధర్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తిగుళ్ల మురళి గౌడ్, తిగుళ్ల దర్శన్ గౌడ్, మేటే బాలయ్య, కట్ట ముత్యంరెడ్డి, బర్రెంకబావి శ్రవంత్ రెడ్డి, భీమిడి మహిపాల్ రెడ్డి, ఎల్లెంకి సుమన్ గౌడ్, కట్ట శశిధర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, అన్ని యూత్ ల సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



## పలు గ్రామల అభివృద్ధి కొరకు ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి బిజెపి నాయకులు



**శామీర్ పేట సెప్టెంబర్ 4(ప్రజాస్వరం).**


మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కొరకు గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో ముడు చింతలపల్లి మండల బిజెపి మండల అధ్యక్షుడు తప్పేట్ల నరేందర్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పోతారం నుండి ఆనంతారం గ్రామం మధ్యలో ఉన్న రోడ్ మంజూరు గురించి, అదేవిదంగా గ్రామ అభివృద్ధి పనుల గురించి నివేదిక పత్రం గ్రామ ప్రజలతో కలిసి సమర్పించడం జరిగింది.. వెంటనే రాజేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తప్పేట్ల నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంగ రవిందర్ రెడ్డి, మండల బిజెపి జనరల్ సెక్రటరీ వంగ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రత్నాల రవి, నాయకులు వంగ మంచేందర్ రెడ్డి, వంగ కొండల్ రెడ్డి, బాలేష్ ముదిరాజ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు..

## మాజీ స్పీకర్ హరీశ్వర్ రెడ్డి రెండవ వర్ధంతి

- ఘన నివాళులు అర్పించిన నాయకులు, ప్రజలు

**పరిగి, సెప్టెంబర్ 4(ప్రజా స్వరం):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి రెండవ వర్ధంతి కార్యక్రమం గురువారం వారి తనయులు కొప్పుల మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ ప్రజలు ఆయన చేసిన సేవలను గుర్తుకు చేసుకొని, ప్రజల మనిషి కొప్పుల హరీశ్వర్ రెడ్డి అని, ఆయన స్పూర్తి ఎంతో మందికి ఆదర్శం అవ్వాలని తెలిపారు. పరిగి నియోజకవర్గ ప్రజలకు ఎంతో మందికి కొత్త జీవితాన్ని ఇచ్చరు అని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ అన్ని మండలాల నాయకులు, రాజకీయ పార్టీలకు అతీతంగా యువ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ హత్య

**జవహర్ నగర్, సెప్టెంబర్ 4,( ప్రజాస్వరం):**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డ సాకెట్ టవర్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో మహిళ మృతదేహం పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గుర్తించి మృతురాలు మణెమ్మ (37) గుర్తించారు. మణెమ్మ కనిపించడం లేదంటూ బుధవారం ఆమె కూతురు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది దర్యాప్తు నిర్వహిస్తున్న పోలీసులకు గురువారం కుళ్లిపోయిన స్థితిలో మణెమ్మ మృతదేహం లభ్యం అయింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.






## గణనాథునికి పూజలు చేసిన స్పీకర్

**వికారాబాద్(ప్రజా స్వరం):**

గణేష్ నవరాత్రుల సందర్భంగా వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గురువారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు దేవుణ్ణి వేడుకున్నట్టు తెలిపారు.









# పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, సెప్టెంబర్ 4(ప్రజా స్వరం):

కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలో ని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి వారిని పరిగి ఎమ్మెల్యే & డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి .రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం,ఆలయంలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం,భవిష్యత్తు లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , దేవాదాయ శాఖ అధికారి కృష్ణ , సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.దేవాలయం అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ప్రజలకు ఆధ్యాత్మిక శోభ పెంపొందించడంతో పాటు,పర్యాటక అవకాశాలు కూడా విస్తరించనున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బండల నడుమ రూప్ వే మరియు విశ్రాంత భవనాలు రూ. 100 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# యూరియా కోసం ఊర్లన్నీ ఎదురుచూపు...!

- అధికారుల ప్రకటనలు తప్ప అందుబాటులో లేని యూరియా
- యూరియా లేక అమ్మోనియా, దుబ్బు గుళికలు జల్లుకుంటున్న రైతులు
- యూరియా లేకపోవడంతో చేను అవటం లేదని పంట దిగుబడి తగ్గుతుందని రైతుల ఆవేదన
- రైతులకు సరిపడా యూరియా అందివ్వాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన్యం జిల్లా : సెప్టెంబర్ 4 (ప్రజాస్వరం) పార్వతీపురం :



యూరియా కోసం జిల్లాలో ఊర్లన్నీ ఎదురు చూస్తున్నాయని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు గురువారం పార్వతీపురం మండలంలోని వెంకంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో గల వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి రైతుల యూరియా కష్టాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు, ఇదిగో యూరియా... అదుగో యూరియా... అందుబాటులో యూరియా అంటూ ప్రకటనలు గుప్పిస్తున్న అధికారులు రైతుపై సవతి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది ఖరీఫ్ ఆది నుండి రైతులకు యూరియా సరఫరా లో జిల్లా యంత్రాంగం విఫలమైందన్నారు. గురువారం పార్వతీపురం మండలంలో దాదాపు యూరియా పంపిణీ జరిగే ఆనవాళ్లు కనబడలేదు అన్నారు. యూరియా కోసం రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. డిమాండ్ కు సరిపడా యూరియా పంపిణీ చేయడంలో జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. జిల్లాలోని ఒక్కో మండలానికి వందలకొద్దీ టన్నుల యూరియా అవసరం కానున్న నేపథ్యంలో అధికారులు పదులకొద్దీ టన్నుల యూరియా కేటాయించామంటూ ప్రకటనలు గుప్పించడం హాస్యాస్పదమన్నారు. సకాలంలో అదును ప్రకారం యూరియా పంటకు వేయక పోవడం వలన చేయను అవటం లేదని, పంట దిగుబడి వచ్చే అవకాశం ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పంట దిగుబడి లేకపోతే మదుపులు కూడా వచ్చే పరిస్థితి ఉండవని వాపోతున్నారన్నారు. వెంకంపేట రెవిన్యూ లో సాగు చేస్తున్న రైతు యూరియా దొరకక అమ్మోనియో, దుబ్బు గుళికలు కలిపి చేలకు చల్లుకునే దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు. సరఫరా చేసిన అరకొర యూరియా పలుకుబడి ఉన్న వారికే దొరికిందని, తామయితే బ్లాక్ మార్కెట్లో బస్తాకు 200 రూపాయలు అదనంగా ఇచ్చి ఒకటి రెండు బస్తాలు తెచ్చుకోగలిగామని రైతు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇదిగో యూరియా... అదిగో యూరియా... అని వస్తున్న ప్రకటనలు చూసి యూరియా కోసం పది కాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అధికారులు ప్రకటనలు ప్రక్కన పెట్టి క్షేత్రస్థాయిలో రైతుల అవసరాలను గుర్తించి యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో యూరియా సరఫరాలో ఎటువంటి వైఫల్యం లేదని అధికారులు ప్రకటిస్తున్నారని... ఒకవేళ రైతులకు సరిపడా యూరియా ఇచ్చామని అనుకుంటే పోలీసు సహాయం లేకుండా యూరియా పంపిణీ చేయగలరా...? అని ప్రశ్నించారు. యూరియా సరఫరా చేయకుండా రైతుకు సాగు కష్టాలు కలిగించడం సరికాదన్నారు. తక్షణమే జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఏ రోజుకు ఆరోజు ఏ గ్రామంలో యూరియా ఎంత ఇస్తున్నారో ముందు రోజు ప్రకటించాలని కోరారు.

# ఎమ్మెల్యేలను సస్పెండ్ చెయ్యాలి

- లంబాడి గిరిజన సంఘాల ఐక్యవేదిక
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్

వికారాబాద్, సెప్టెంబర్ 4(ప్రజా స్వరం):



లంబాడి లపై అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు ను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో గురువారం పూలే చౌరస్తా నుండి బస్టాండ్ వరకు గిరిజన సంఘాలు, లంబాడి హక్కుల పోరాట సమితి, బంజారా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ మూలనివాసులు అని భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినారని తెలిపారు. 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931 లో నిజాం రాజులు చేపట్టిన కులగణన లో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారు. అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సమ త్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసింది అని అన్నారు,1969 కే. చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభ ల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ 108 ఆఫ్ 1976)తేదీ :సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో క్రమ సంఖ్య 29 గలో చేర్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసాత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. 24 జూన్ న వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై బి ఆర్ ఎస్, బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు ఈ కార్యక్రంలో బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జరుపల్లా శీను నాయక్,సింగం, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, బి హెచ్ పి ఎస్ దోమ మండల అధ్యక్షులు చందు నాయక్, లంబాడి ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, దోమ మండల నాయకులు మూడవత్ రవీందర్, దేవనాయక్, కుల్కచర్ల నాయకులు శంకర్, పరిగినియోజకవర్గం లోని విద్యార్థిని విద్యార్థులు, సందీప్, నవీన్ నాయక్, మేధాలు తదితరులు పాల్గొన్నారు.

### ఎరువులు కొరతపై సిపిఐ పార్టీ కార్యదర్శి

# కోరంగి మర్మద రావు డిమాండ్

మన్యం జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజాస్వరం)



సీతంపేట మండలం జిల్లాలో ఉన్నటువంటి గిరిజన గ్రామ సచివాలయ ఆర్ బి కే ల్లో ఎరువులు ఎప్పుడు సరఫరా చేస్తారు....? సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ప్రభుత్వానికి సూటి ప్రశ్న..ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో అధిక శాతం గిరిజనులు ఉన్నారు. అయితే ప్రకృతి అనుకూలత వల్ల గిరిజన రైతులు బాగానే పోడు వ్యవసాయం, వరి నాట్లు వేశారు. కానీ, ఇప్పటి వరకు గ్రామ సచివాలయ రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు సరఫరా జరక్క, అధిక డబ్బులు పెట్టి బయట వ్యాపారస్తుల దగ్గర ఎరువులు కొనుక్కోలేక రైతులు నానా అవస్థలుపడుతున్నారు. జులై నెలలో సరఫరా చేయాల్సిన ఎరువులు ఇప్పటివరకు సరఫరా జరపాకపోవడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ గిరిజనులు మరియు గిరిజన రైతులు పై ప్రభుత్వఅధికారులు,ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి లేక నిర్లక్ష్య వైఖరి కనపడుతుందని ద్వాజమేత్తారు. పంటలు మీద వేల రూపాయలు మతుపులు పెట్టి ఎరువులు లేక పంట దిగుబడులు రాక నష్టపోతామేమోని గిరిజన రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి రైతులకు వెంటనే ఎరువులు పంపిణీ చేసి వారిని ఆదుకొని రైతులపై, గిరిజనులపై ఉన్న మమకారాన్ని నిరూపించుకోవాలనిడిమాండ్ చేస్తూ, లేని యెడల గిరిజనులతో,రైతులతో కలుపుకొని పెద్ద పోరాటాలకు శ్రీకారం చుడతానని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# డైరెక్టర్ లను అభినందించిన ప్రభుత్వ విప్



మన్యం జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజాస్వరం)

కురుపాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో గురువారం నాడు నూతనంగా నియమింపబడిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు , నాటక అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు) ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరిఇరువురికి పుష్పగుచ్చం అందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కష్టించి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపుతో పాటు మంచి పదవులు దక్కుతాయని, బాధ్యతతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ అక్కెన మధుసూదనరావు, ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, గుమ్మలక్ష్మీపురం బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నాయకులు దాసు, లోవరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ

- ముఖ్య అతిథులుగా హాజరైన జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి
- 20 కుటుంబాలకు నిత్యావసర కిట్ల పంపిణి

జిన్నారం సెప్టెంబర్ 4 (ప్రజాస్వరం)

ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన నిత్యావసర వస్తువుల కిట్లను జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పంపిణి చేసారు. వినాయక నవరాత్రుల పురస్కరించుకొని ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న 20 కుటుంబాలకు సుమారు 52,000 రూపాయల విలువైన నిత్యావసర వస్తువుల కిట్లను జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణి చేసారు. ఈ సందర్భంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రి సొసైటీ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులలో వరుసగా 9 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అదే భక్తి-భావంతో 9 రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఆశ్రి సొసైటీ ఫౌండర్స్ ప్రపూర్ణ రెడ్డి, రామ్‌కిశోర్ రెడ్డి,నిశాంత్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్స్ టీ.సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు యాదగిరి, రత్నం, బీరప్ప హాజరైయ్యారు.





# మంత్రి జూపల్లి ఫైర్..!

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 4 (ప్రజాస్వరం)

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు తక్కువ సంఖ్యలో హాజరుకావడంపై రాష్ట్ర పర్యాటక, సంస్కృతి, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆయన మండిపడ్డారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లితో పాటు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీఈఓ రమేశ్ తదితరులు హాజరయ్యారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకునే ఇంత ముఖ్యమైన కార్యక్రమానికి 3,500 మందికి పైగా ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, కేవలం 500 మంది లోపే హాజరుకావడాన్ని గమనించిన మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నిస్తూ, "ఇంత మంచి కార్యక్రమం జరుగుతుంటే ఇంత తక్కువ మంది మాత్రమే రావడమేంటి?" అంటూ కలెక్టర్, డీఈఓలను నిలదీశారు.




# కొత్తపల్లి-హుస్నాబాద్ 4 లైన్ పనులపై సమీక్ష

- **కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రజాస్వరం**

కరీంనగర్ కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం వేగవంతం కోసం అవసరమైన చర్యలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే మార్కింగ్ పూర్తయినందున ఎలక్ట్రికల్ వర్క్స్, బావుల పూడ్చివేత, చెట్లు కత్తిరించడం వంటి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఇప్పుడున్న రహదారిని వెడల్పు చేస్తున్నందున గ్రామాల గుండా వెళ్తున్న రహదారి నిర్మాణం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని అన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించడం, కొత్త లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలని అన్నారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న ఈ రోడ్డు కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి తదితర గ్రామాల పరిధిలో రోడ్డును ఆనుకొని ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్ అండ్ బి ఈఈ నరసింహచారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్సై దివ్య

**జయశంకర్ భూపాలపల్లి, ప్రజాస్వరం**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడిని స్థానిక కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు గ్రామస్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ... ప్రజలందరి ఐక్యతతో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటూ, విజయవంతం చేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై దివ్య కు కమిటీ మహిళా సభ్యులు చిరిపోతుల లక్ష్మీ, బిళ్ల రజిత, పనాస రమ, కానిగంటి రమ, కసుబోసుల జ్యోతి, పంచగిరి వనమాల తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు.

# విద్యార్థుల అభివృద్ధే అతని లక్ష్యం

- **సురబి స్కూల్ ప్రిన్సిపల్ వీరేశం కు గురు బ్రహ్మ అవార్డు**

**చొప్పదండి, ప్రజాస్వరం**




నలభై ఏళ్ల ఉపాధ్యాయ సేవలకు "గురు బ్రహ్మ అవార్డు" లభించింది. విద్యార్థుల సమగ్రాభివృద్ధినే జీవిత ధ్యేయంగా ఎంచుకుని, దాదాపు నలభై సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో సేవలందిస్తున్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురా నగర్ లోని సురభి కాన్వెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ చిప్ప వీరేశం విశేష కృషి చేసినందులకుగాను ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో డా. జయప్రకాశ్ నారాయణ చేతులమీదుగా "గురు బ్రహ్మ అవార్డు" అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలంటే క్రమశిక్షణ తప్పనిసరి, చదువే ప్రపంచంలోకెల్లా ఉత్తమమైన సంపద. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, క్రమశిక్షణతో చదువుకున్న వ్యక్తి ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడు" అని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, సృజనాత్మకత, క్రీడా, సాంస్కృతిక రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. "తల్లిదండ్రులు విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం చేయూతనిస్తేనే నిజమైన విద్య సార్థకం అవుతుంది" అని అన్నారు. ఆయన కృషి, అంకితభావం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు అభినందనలు తెలియజేస్తూ మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గణనాథుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి

- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, ప్రజాస్వరం**



జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయక నిమజ్జనాలు భక్తిప్రపత్తులతో పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యలకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు. గణేశ్ నవరాత్రులు ముగించుకొని వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం రోజు వనపర్తి పట్టణం నల్లచెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరి ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

- **గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై చర్చ.**
- **ఆలయ పున:ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానన్న ఎమ్మెల్యే..**
- **కొడవటంచ ఆలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం..**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రజాస్వరం**





కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ, పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు రేగొండ ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. అదేవిధంగా, మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్థ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# డాక్టర్లు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

- **భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం..**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రజాస్వరం**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బందితో సౌకర్యాలు కల్పన, సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సేవలకు అధునాతన పరికరాలు ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తద్వారా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన సిబ్బంది నియామకానికి, పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మహారాష్ట్ర నుండి ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలని ఆసుపత్రిలో ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, క్లీనింగ్ బాగా లేదని అన్నారు. మురుగు నీరు నిల్వలు లేకుండా డ్రైనేజీ పనులు చేపట్టి నీళ్లు బయటికి పంపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సేవలకు ప్రజలు పెద్దఎత్తున వస్తున్నందున శానిటేషన్ పనులు నిర్వహణకు అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి కావలసిన విభాగాల ప్రత్యేక వైద్యులను నియమిస్తామని తెలిపారు. ఇప్పటికే సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో సి.టి స్కాన్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే సి.టి స్కాన్ మిషన్ ను ప్రారంభించి రోగులకు సేవలు అందుబాటులోకి తెస్తామని అన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక స్థానాన్ని మున్నూరు కాపులకు కేటా ఇంచాలి

- **రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో భాగంగా అస్థా నాన్ని అన్ని రాజకీయ పార్టీలు మున్నూరు కాపులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డి మాండ్ చేసారు.గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాపు మున్నూరు కాపు ముఖ్య నాయకుల సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ మాట్లాడుతూ తెలంగాణా లో జనాభా దమాషా ప్రకారం అధికంగా ఉన్న మున్నూరు కాపు లకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ఎన్నిక స్థానాన్ని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గారికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.మున్నూరు కాపు మహాసభ సంఘం నాయకులు మంగళరాపు లక్ష్మణ్ మాట్లాడుతు యువకుడు ఉద్యమకారుడు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గారికి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాపు మున్నూరు కాపు సంఘం నాయకులు అధికం గా పాల్గొన్న ఈ సమావేశం లో జూబ్లీహిల్స్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ బొంతు రామ్మోహన్ గారికి కేటాయించాలని తీర్మానం ఆమెదించింది. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, లండన్ డిప్యూటీ మేయర్ అరేటి ఉదయ్, కాసారం రమేష్, నియోజకవర్గం లో ని సంఘ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## రూ.26.49 కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ రీ డెవలప్‌మెంట్

**వరంగల్, సెప్టెంబర్ 4, (ప్రజాస్వరం)**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ భారత్ పథకంతో దేశంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. కొన్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధి చూస్తే ఇది రైల్వేస్టేషనా, లేక విమానాశ్రయమా అనే తరహాలో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. అందుకోసం కొన్ని రోజులపాటు రైల్వేస్టేషన్లకు కొన్ని రైళ్లను దారిమళ్లించడం లాంటివి చేశారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట, కరీంనగర్, మహబూబాబ్ రైల్వే స్టేషన్లను అమృత్‌భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. త్వరలోనే మహబూబాబాద్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. రూ.26.49 కోట్ల వ్యయంతో చేపట్టిన మహబూబాబాద్ రైల్వేస్టేషన్ పనులు దాదాపు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ రైల్వే స్టేషన్ త్వరలోనే ప్రారంభించనున్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ బిల్డింగ్, వెయిటింగ్‌హాల్ పనులు, కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఓవరాల్ గా చూస్తే 92 శాతం మేర పని పూర్తయిందని, అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమవుతోందన్నారు. మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఫొటోల్ని కిషన్ రెడ్డి విడుదల చేశారు. తెలంగాణలో రైల్వే సదుపాయాల కల్పనకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు తగిన నిధులు అందించి రైల్వే స్టేషన్ల అప్‌గ్రేడేషన్ చేస్తున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారుదేశంలోని రైల్వేస్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దీర్ఘకాలిక ప్రణాళికనే ఈ 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' అని చెప్పవచ్చు. ఈ పథకం కింద దేశంలోని కొన్ని రైల్వేస్టేషన్లను ఎంపిక చేసి దశలవారీగా ఒక్కో స్టేషన్‌కు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి, పునరాభివృద్ధి పనులు చేపడుతున్నారు. గతంలో కంటే రైల్వేస్టేషన్లను మరింత అందంగా, పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండేలా మార్చడమే దీని లక్ష్యం.రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశం, నిష్క్రమణ మార్గాల మెరుగుదల, విశాలమైన వెయిటింగ్ హాళ్లు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, మరుగుదొడ్లు, రైల్వేస్టేషన్ పైకప్పులు వంటివి పునరుద్ధరిస్తారు.రైల్వే స్టేషన్లకు దగ్గర్లో ఉన్న నగరాలను కలుపుతూ స్టేషన్ బిల్డింగ్ అప్‌గ్రేడ్ చేస్తారు. ఈ రైల్వేస్టేషన్లను బస్సులు, ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు. అవసరమైన చోట లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తారు. ఉచిత వైఫై సదుపాయం, మెరుగైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన రైల్వే స్టేషన్లలో ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి పథకం కింద స్థానిక ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించారు. ఫుడ్ కోర్టులు, ఆట స్థలాలు వంటివి ఏర్పాటు చేస్తారు. స్టేషన్ సమీపంలో రోడ్లను వెడల్పు చేయడం, అవసరం లేని నిర్మాణాలు ఉంటే తొలగించడం, ప్రత్యేక పాదచారుల మార్గాలు , మెరుగైన పార్కింగ్, బెస్ట్ లైటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. బ్రెయిలీ సంకేతాలు, స్పర్శతో గుర్తించదగిన మార్గాలు, లిఫ్ట్‌లు, ర్యాంప్‌లు వంటి సదుపాయాలతో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## జర మమ్మల్ని పట్టించుకోండి సార్లు

**మహబూబాబాద్,ప్రజాస్వరం**



మహబూబాబాద్ పట్టణంలో చెత్త సేకరణ కోసం తడి, పొడి( డస్ట్ బిన్స్ ) బకెట్లు మున్సిపాలిటీ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన చెత్త బకెట్లు కాలక్రమమైన కనుమరుగవ్వడం జరిగింది. వార్డులలో ప్రధాన రహదారుల లో ఏర్పాటు చేసినటువంటి చెత్త బకెట్లో ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ వారు ఇచ్చినటువంటి పిలుపుతో ప్రజలంతా సహకరిస్తూ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన నూతన విధానపు తడి, పొడిచెత్త సేకరణ బకెట్ల లో చెత్తను వేస్తూ మున్సిపాలిటీకి సహకరిస్తూ, శుభ్రతను జీవనశైలిలో భాగంగా అలవాటు చేసుకోవడం జరిగింది. మున్సిపాలిటీ అధికారులు ప్రధాన రహదారుల లో చెత్తను శుభ్రపరుస్తూ, వార్డులలో చెత్త వేసే ప్రాంతంలో బకెట్స్ లేకపోయినా అలవాటుగా అక్కడే పడవ వేయడంతో , ఆ ప్రాంతం చెత్తతో నిండి దుర్వాసనలు వెదజల్లుతూ, అపరిశుభ్రంగా కాలనీలు దర్శనమిస్తు ఉండడంతో పందులు స్వైర విహారం చేస్తూ, ఆ చెత్తా చెదారం వలన ఈగలు, దోమలు అధికముగా పెరుగుతూ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో చేరి , కుటుంబాలు అనారోగ్య సమస్యలకు, పరోక్షంగా కారణమవుతున్నాయి. మునిసిపాలిటీ అధికారులు, నామ మాత్రపు శుభ్రాతను పాటిస్తూ, పట్టించుకోక పోవడంతో స్థానికంగా నివసించే ప్రజల ఇండ్లలో బకెట్లు నిండి చెత్త క్రింద పడుతూ, చెత్త నుండి వచ్చే దుర్వాసన లతో బాధపడుతున్నమని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇకనైనను, (డస్ట్ బిన్స్ ) తడి, పొడి చెత్త బకెట్లను అన్ని వార్డులలో ఎక్కువగా ఏర్పాటు చేసి, ప్రతిరోజు చెత్తను తరలించ వలసినదిగా , డ్రైనేజీలు శుభ్రపరచ వలసిందిగా, ప్రజలందరూ మున్సిపాలిటీ అధికారులకు , ప్రజా ప్రతినిధులకు విన్నవించు కుంటున్నారు.

## పాఠాలు చెప్పాల్సిన పండితుడు పీకలదాకా తాగొచ్చాడు..ఇంకేముంది!.

**కొమురం భీమ్, ప్రజాస్వరం**

పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పంతులు.. పట్టపగలే పీకల దాకా తాగి పడిపోయాడు. చదువు చెప్పేవారు లేక పిల్లలంతా బిక్కమొహం వేశారు. ఈ ఘటన కొమురం భీమ్ జిల్లాలో చోటు చేసుకుంది. జైనూర్ మండలం సుకుద్పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ గీఆ పనిచేస్తున్న విలాస్ మద్యం సేవించి విధులకు హాజరయ్యాడు. తరగతి గదిలోకి వచ్చి పిల్లలకు చదువు చెప్పకుండా టేబుల్ దగ్గర పడిపోయాడు. ఇదంతా గమనించిన గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు. దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల నివేదికతో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎస్జీటీ విలాస్ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

# అభివృద్ధికి ఆమడ దూరం

**అదిలాబాద్, సెప్టెంబర్4, (ప్రజాస్వరం)**



బాసర సరస్వతి అమ్మవారి ఆలయంపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఏవైనా బాసర అభివృద్ధి విషయంలో ఒక అడుగు ముం దుకు మూడు అడుగుల వెనక్కి అనే రీతిలో వివరిస్తున్నారు.బాసర ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ పెరిగి ఆదాయ వనరులు పెరుగుతున్న అభివృద్ధి మరియు పరిపాలనపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వివరించునపై భక్తులు మండిపడుతున్నారు. తెలంగాణ వస్తే బాసర ఆలయం ఎంతో అభివృద్ధి చెంది పర్యాటక టూరిజ దేవాదాయ కేంద్రంగా ఎదుగుతుందని ఆశపడ్డ జిల్లా వాసులకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు భక్తులకు శాపంగా మారుతున్నాయిబాసర ఆలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్గఢ్ ఒరిస్సా కేరళ కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించుకుంటున్నారు. అయితే బాసర ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ప్రభుత్వం నిధుల విషయంలో నిర్లక్ష్యంగా వివరించడమే ఇందుకు కారణం. టిఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్లతో బాసర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పట్లో ప్రకటించిన అది కార్యరూపం దాల్చలేదు.2023 డిసెంబర్లో రాష్ట్రంలో పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారులకు వచ్చింది. ప్రభుత్వం అధికారులకు వచ్చి 21 నెలలు గడుస్తున్న బాసర ఆలయ అభివృద్ధి పరిపాలనపై ఇప్పటికి నిర్లక్ష్యంగానే వివరిస్తుందన్న విమర్శలు వినవస్తు న్నాయి. దక్షిణ భారతదేశంలోని ఏకైక సరస్వతి నిలయమైన శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం బాసర ఆలయ నిర్వహణ అధికారులను రెగ్యులర్ అధికారులుగా ఇప్పటికీ నియామకం చేపట్టకపోవడమే సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ దేవాలయా లు బాసర అమ్మవారి ఆలయం ప్రధానమైనప్పటికీ ఇక్కడ రెగ్యులర్ ఈవో లేకపోగా ఇన్చార్జిలతోనే నెట్టుకొస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చినప్పటి నుండి ఈ ఆలయానికి రెగ్యులర్ ఈవో ఇప్పటివరకు నియమించలేదు. గతంలో ఇక్కడ ఈవోగా పనిచేసిన విజయ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్గా పదోన్నతి పొందగా ఆయన ఆది లాబాద్ నిజామాబాద్‌లో విధులు నిర్వహి స్తూ ఇక్కడ ఇన్చార్జి ఈవోగా విధులు నిర్వహించారు. ఆయన పని భారం వల్ల తప్పుకోవడంతో ఘట్కేసర్ ఈవో సుధాకర్ రెడ్డిని ఈవోగా నియమించారు.తాజాగా అంజనాదేవిని సరస్వతి ఆలయ ఈవోగా రెండు రోజుల క్రితమే దేవాదాయ శాఖ ఇన్చార్జిగా నియమించింది. అంటే ప్రజాపాలన ప్రభుత్వంలో ఇప్పటివరకు బాసరకు ఇన్చార్జి ఈవోలతోని ప్రభుత్వం నెట్టుకు రావడం పై జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ ఈవో లేకపోవడంతో ఆలయంలో పరిపాలనలో ఇబ్బందులు తలెత్తి అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి గతంలో లడ్డు పులిహోర కౌంటర్లను నిర్వహించే ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి నకిలీ టికెట్లతో టోకెన్లతో అవినీతి అక్రమాలకు పాల్పడగా ఐదుగురు సిబ్బందిపై వేటుపడింది. బాసర టెంపుల్ లో ఆరునెల క్రితం హుండీలు చోరీకి గురయ్యాయిబాసర ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం నిర్మించిన అతిథి గృహాలు విశ్రాంతి గదులు అక్రమాలు జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఇక్కడ విధులు నిర్వహించి దేవాదాయ శాఖ ఉద్యోగులు విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల భక్తులకు కనీస సదుపాయాలు కల్పించడం లేదు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకపోవడం అన్నదానం కూడా కేవలం 300 మందికి మాత్రమే ప్రతిరోజు పెట్టడం అక్కడ విధులు నిర్వహించి కొందరు ముఖ్య ఉద్యోగులు వారు ఆడిందే ఆట పాడిందే పాటగా వివరిస్తున్నారు.ఇక్కడ రెగ్యులర్ ఈవో విధులు నిర్వహిస్తే అవినీతి అక్రమాలు నిర్మూలించడమే కాకుండా పరిపాలనపై మరింత పట్టు సాధించి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులర్ ఈవో నియమించకపోవడంపై జిల్లా ప్రజా ప్రతినిధులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బాసర ఆలయానికి హుండీ రూపంలో పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్న ఆలయ నిర్వహణ మాత్రం అస్తవ్యస్తంగా మారుతుంది.ఇటీవల జరిగిన వివిధ ఉత్సవాల్లో క్యూ లైన్ లో నిలబడ్డ భక్తులకు కనీసం మంచినీళ్లు ఇచ్చే పరిస్థితి దేవాదాయ శాఖ తీసుకోలేదు. బాసర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం గతంలో రూపాయలు 54 కోట్లు నిధులు విడుదల చేసినప్పటికీ ఈ నిధులు ఖర్చు చేయకుండానే తిరిగి వెనక్కి వెళ్లిపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. అభివృద్ధి కోసం ప్రభుత్వం తో పాటు పాలకవర్గం ఏర్పాటు చేస్తే బాసర మరింత అభివృద్ధి చెంది భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం ఉన్న పాలకవర్గం ఏర్పాటుపై ప్రభుత్వలకు శ్రద్ధయ్యలేదని తెలుస్తోంది. బాసరలో ఆలయ పాలకవర్గం శాశ్వత అధ్యక్షుడిగా శరత్ పాటక్ వివరిస్తుండగా జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో పాలకవర్గాన్ని ప్రభుత్వం ఖరారు చేయవలసి ఉంది.2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పాలకవర్గారిని ఏర్పాటు చేయగా 2020 తో పాలకవర్గం ముగిసింది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2023లో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ కొత్త పాలకవర్గాన్ని ఖరారు చేయలేదు. దీంతో ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది. బాసర ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వం నిధులు విడుదల చేసిన దాన్ని సద్వినియోగం చేసుకోకపోవడం వెనుక పాలకవర్గం లేకపోవడమే కారణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆలయ అభివృద్ధిపై ఇటీవలి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నిధులు విడుదల చేయాలని కోరగా ఆమె బాసర వచ్చి నిధులను విడుదల చేసి పాలకవర్గాన్ని ప్రకటిస్తామని చెప్పిన ఇంతవరకు ఆహామీ నిలబెట్టకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టకపోవడమే ఎందుకు నిదర్శనమని బహిరంగంగానే విమర్శలు వినవస్తున్నాయి.జిల్లా కలెక్టర్ బాసర ఆలయానికి ప్రత్యేక అధికారిగా బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా దేవాదాయ శాఖ దాన్ని రద్దు చేయడంపై చర్చ జరుగుతుంది. కలెక్టర్ తీసుకున్న నిర్ణయం 24 గంటలు గడవకముందే దేవాదాయ శాఖ బాసరకు కొత్త ఈవోగా అంజనాదేవికి ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించడం పై అసలు బాసరలో ఏం జరుగుతుందన్న చర్చ జరుగుతుంది.ఇటీవల బాసర ఆలయం చుట్టూ గోదావరి వరద పెద్ద ఎత్తున మూడు వైపులా చేరుకున్నప్పటికీ అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంగా వివరించారని భక్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు కేటాయించడం రాకుండా దాన్ని అమలుకు ఆలయ పాలకవర్గాన్ని ఖరారు చేయాలని కోరుతున్నారు.

## అండర్ బ్రిడ్జి రహదారిని పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

**మహబూబాబాద్, ప్రజాస్వరం :**



మహబూబాబాద్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా, అండర్ బ్రిడ్జి ప్రాంతంలో నివసించే ప్రజల కాలువల నుండి బయటకు వచ్చే వ్యర్థమైన నీరు, అండర్ బిడ్జ్ సైడ్ గోడల ద్వారా అండర్ బ్రిడ్జ్ రోడ్డు ప్రాంతంలోకి అధికంగా నీరు రావడం జరుగుతుంది, దానితో అండర్ బ్రిడ్జ్ రోడ్డు గుంతల మయంగా మారి అండర్ బ్రిడ్జ్ కేంద్రంగా ప్రయాణించే ప్రయాణికులకు ప్రతిరోజు దిన దిన గండంగా మారడం జరుగుతుంది, రోడ్డు మీద ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటంతో అక్కడ ప్రయాణించే ప్రయాణికులకు అగు పడక ప్రయాణించడం తో,ఆ నీరు శరీరం పై పడుతూ, వాహనాలు సర్వీస్ పాయింట్ లకు చేరుతూ వాహన యజమాను దారుల జేబుకు చిల్లులు పడడం జరుగుతుంది, కాలినడకన ప్రయాణించే ప్రయాణికులు ఆ వ్యర్థమైన నీటిలో నడవడానికి అయిష్టత చూపుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ యొక్క వ్యర్థమైన నీటిలో కాలి నడక ద్వారా నడిస్తే మా యొక్క ప్రజల బాధ అర్థం అవుతుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు , ఇకనైనను ప్రయాణించే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణం లో మార్పులు చేసి, డ్రైనేజీ వ్యవస్థను, గుంతల మయంగా మారిన రోడ్డును అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టించుకోని సమస్య పరిష్కారం చేయవలసినదిగా ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## నారాయణపూర్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు

**చొప్పదండి, ప్రజాస్వరం**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో మునరా ఆగ్రో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆద్వర్యంలో గురువారం రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి, కరీంనగర్ డెవలప్మెంట్ ఆఫీసర్ అఖిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు ఉపయోగ కరమైన విషయాలను అవగాహన పరిచారు. అనంతరం డి.ఓ. అఖిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత యూరియా కొరత పరిస్థితుల్లో మునరా ఎంటెక్ రైతులకు సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు.పంటలకు సమయానుకూలంగా పోషకాలు అందించడంలో ఈ ఉత్పత్తి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పంటల అభివృద్ధికి పోషకాలు ప్రాముఖ్యమని పోషకాలు భూమిలో సమృద్ధిగా ఉన్నప్పుడే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ రైతు సదస్సులో అధికారులు చెప్పిన సలహాలు,సూచనలు విన్న రైతులు ఈ సదస్సులో చురుకుగా పాల్గొని అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ రైతు అవగాహన సదస్సు వల్ల పంటలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సు ను నిర్వహించిన నిర్వాహకులను,పంటలపై అవగాహన కల్పించిన అధికారులను రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా గంగాధర జూనియర్ ఆగ్రోనామిస్ట్ మధుకర్ రెడ్డి, మరియు లింగయ్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మాచెర్ల భాస్కర్ గౌడ్, పలువురు సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## వినాయక మండపాల వద్ద అల్పాహారం పంపిణీ

**మంథని, ప్రజాస్వరం**

మంథని పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద అల్పాహారం పంపిణీ చేస్తున్న మంథని మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, బిఆర్ఎస్ నాయకుడు పుప్పాల తిరుపతి దంపతులను పలువురు ప్రజలు అభినందిస్తున్నారు. పట్టణంలో ఎస్ఆర్ఆర్ ఉడిపి హోటల్ నిర్వహించుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులు తమ సంపాదనలో కొంత భాగం ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రుల్లో అల్పాహార పంపిణీకి ఖర్చు చేస్తున్నారు. మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలె కాలనీ, మర్రివాడలో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ప్రజలకు పుప్పాల భాగ్యలక్ష్మితిరుపతి దంపతులు అల్పాహారాన్ని అందజేశారు. వారు సంపాదిస్తున్న మొత్తంలో కొంత దైవచింతనకు ఖర్చు చేస్తుండడంతో వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఆ వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ దంపతులను అభినందిస్తూ పలు వినాయక మండపాల నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999